రాయిపాడులో వైద్య శిబిరం

ప్రజాశక్తి -డుంబ్రిగుడ: మండలంలోని డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కండ్రం సబ్ సెంటర్ పరిధి మారుమూల ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు రాయిపాడు గ్రామంలో శనివారం స్థానిక వైద్యాధికారులు పి రాంబాబు, అంబిక ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రతి ఇంటింటికి సందర్శించి వివిధ వ్యాధు లతో బాధపడుతున్న గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం లేక ఒడిస్సా మీదుగా గెడ్డలో ధోనెలో సిబ్బంది వెళ్లి క్కడి నుంచి కాలినడకన చేరుకొని గిరిజనులకు వైద్య సేవలు అందించారు.

పరీక్షిస్తున్న సిబ్బంది

జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

- ప్రభుత్వ పథకాలు, గ్రామ తీర్మానాలపై ఆరా

పర్యటిస్తున్న కేంద్ర బృంద సభ్యులు

ప్రజాశక్తి-పాడేరు: భారత ప్రభుత్వ పంచాయతి రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్ అధ్యక్షతన ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం శనివారం జిల్లాలోని పాడేరు, అరకులోయ మండలాలలో పర్యటించింది. ప్రభుత్వ పథకాల అమలు తీరు, గ్రామ సభల నిర్వహణ, గ్రామ తీర్మానాలు, గ్రామాలలో అందుతున్న మౌలిక సదుపాయాల గూర్చి ఆరా తీశారు. ముందుగా పాడేరు మండలం మినుములూరు సందర్శించిన బృందం కాఫీ, మిరియాల రైతులతో మమేకమై వారి జీవన విధానం, ఈ పంటలతో కలుగు లాభనష్టాలు, మద్దతు ధరల గూర్చి ఆరా తీసారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలను గ్రామ తీర్మానాల ద్వారా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అనంతరం మినుములురులో ఏర్పాటు చేసిన స్త్రీ శిశు శంక్షేమ శాఖ శిబిరంలో బాలింతలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన చేసారు. గ్రామంలో పించన్లు పంపిణీ చేస్తూ నగదు రూపంలో పంపిణీ చేయడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. జేసి ఎంజే అభిషేక్ గౌడ స్పందిస్తూ జిల్లాలో బ్యాంక్ శాఖలు తక్కువగా ఉండటం, లబ్దిదారులు ఎత్తైన దూర ప్రాంతాలలో ఉండటంతో వారికి ఇబ్బందులు కలగకుండా నగదు రూపంలో పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు.అవినీతికి తావు ఎకుండా పారదర్శకంగా పంపిణీ జరుగుతోందని వివరించారు.బృందానికి పేసా కమిటీ సభ్యులు, గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతించారు. సంప్రాదాయ పద్ధతిలో ఆకులతో చేసిన కిరీటాలను బృందం సభ్యులకు ధరింపజేసి స్వాగతం పలికారు. అనంతరం అరకు వ్యాలీ మండలం సుంకర మెట్ట గ్రామాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో కేంద్ర పంచాయతి రాజ్ శాఖ సంచాలకులు రామ్ ప్రతాప్, డిప్యూటీ సెక్రటరీ సునీల్ మీనా, అండర్ సెక్రటరీ తారా చంద్ర, జేసి అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎఎస్పి ధీరజ్, డిపిఓ లవ రాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, సిడిపిఓ ఝాన్సి లక్ష్మి పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

-రుణాలు పొంది మోసాలకు పాల్పడితే చర్యలు-కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు : జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తామని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా పరిశ్రమల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, ట్రాన్స్కో, పొల్యుషన్ అధికారులతో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎం ఎస్ఎంఇలను ప్రోత్సహిస్తామన్నారు. పి.యం. విశ్వకర్మ, ఎంఎస్ఎంఇ సర్వే, పిఎంఇజిఎ, దరఖాస్తుల స్వీకరణ, పథకాలు మంజూరు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ కేటగిరీలలో రుణాలు పొంది మోసాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సక్రమంగా నిర్వహిస్తున్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ ప్రాంతాలలో మేళాలు నిర్వహించి పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాయితీల వివరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి. రవిశంకర్, సహాయ సంచాలకులు రమణారావు, ఎపిఎస్ఎఫ్‌సి మేనేజర్ శ్రీనాద్, వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్‌రావు, నైపుణ్యాభివృద్ధి అధికారి పి.రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

యువత ధూమపానం నుండి బయట పడాలి

పాడేరు: పొగాకు ఉత్పత్తులు సేవించడంతో అనేక దుష్పరిణామాలు కలుగుతాయని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శనివారం నో టుబాకో డే పురష్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలి నుండి ఐటిడిఎ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, పొగాకు వినియోగం, ధూమ పానంతో నోటి, ఊపిరితిత్తుల కేన్సర్ వచ్చే అవకాశముందన్నారు. యువత ధూమ, మత్తు పదార్థాల వినియోగం విడనాడాలని సూచించారు. కళాశాలలు, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాలలో పొగాకు వస్తువులు విక్రయం, వినియోగం నియంత్రించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి . జమాల్ బాష, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హేమలతా దేవి, డిఎస్పి షేక్ షేహబాజ్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న మహిళలు

తాగునీటి సమస్యపై మహిళల ఆందోళన

ప్రజాశక్తి అనంతగిరి:తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పేసా కమిటీ ఆధ్వర్యాన మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. మండలంలోని టోకురు పంచాయతీ పరిధి సిసాగుర గ్రామంలో ఉన్న బోరు, సోలార్ పథకం మరమ్మతుకు గురై వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, తక్షణమే మరమత్తు పనులు చేపట్టి తాగునీటిని అందించాలని మహిళలు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పేసా కమిటీ సభ్యులు కిలో. నాయుడు, సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ, గ్రామంలో 30 కుటుంబాలు .నివసిస్తున్నామని, ఇటీవల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో సోలార్ పథకం పాడై తాగునీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. దీంతో, బగ్మరవలస వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నామన్నారు. అధికారులకు పల్లుమార్లు విన్నవించినా పట్టించుకోనే నాథుడే కరువయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ, రామచంద్రరావు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న సిహెచ్‌డబ్ల్యులు

సిహెచ్‌డబ్ల్యులను ఆశాలుగా గుర్తించాలి

ప్రజాశక్తి- పాడేరు: ఏజెన్సీలోని ఆశా కార్యకర్తల పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, సిహెచ్ డబ్ల్యులను ఆశాలుగా మార్పు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి.సుందరరావు కోరారు. మినుములూరు పీహెచ్‌సి సందర్శించిన డిఎం అండ్ హెచ్ వో జమాల్ బాషా కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఆశాకార్యకర్తల ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యాలన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో క్షేత్ర స్థాయిగా ఉండి ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నారని, ప్రస్తుతం ఆపిడమిక్ సీజన్ మొదలు కావడంతో గ్రామాలలో వివిధ అనారోగ్య సమస్యలు మొదలయ్యాయన్నారు., క్షేత్రస్థాయిలో పని చేసే కార్యకర్తలు లేకపోతే ప్రాథమికంగా ఆరోగ్య సమస్యలు తెలియన్నారు. సిహెచ్ డబ్ల్యా లకు బకాయి పడ్డ 4 నెలల వేతనం వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో.రామూర్తి, మహిళ నాయకురాలు .బిమాలమ్మ పాల్గొన్నారు.



సచివాలయ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని ధర్నా

ప్రజాశక్తి - వీఆర్.పురం: మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ పోస్టులు మినహాయించాలని ప్రత్యేక ఏజెన్సీ డిఎస్‌సి ప్రకటించారని కోరుతూ శనివారం చిన్న మట్టపల్లి పంచాయతీలో సచివాలయం ముందు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం చిన్నబాబు, విఆర్‌పురం మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ జిఒ నెంబర్ 3ను పునరుద్ధరించి ప్రత్యేక చట్టం చేసి ప్రస్తుతం నిర్వహించే మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కమిటి సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, పండ వెంకటేశ్వర్లు, చిన్నమట్టపల్లి ఎంపిటిసి పూనం ప్రదీప్‌కుమార్, కార్యకర్తలు, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

రోడ్ల కోసం మూడో రోజూ రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - ఎటపాక: సిపిఎం ఆధ్వర్యంలో గుండాల సచివాలయం వద్ద రోడ్ల కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షను శనివారం గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. సిపిఎం చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపారు. అవసరమైతే సిపిఎంతో పోరాటాల్లో భాగస్వాములవు తామన్నారు. 3వ రోజు నిరాహార దీక్షలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఐ.వి, పార్టీ మండల కమిటి సభ్యులు ఐ.పద్మ, ఇరపా అజయ్ కుమార్, జి.హుస్సేన్, ఇరపా సత్యం, శాఖకార్యదర్శి తోటశ్రీను, డివైఎఫ్ఐ నాయకులు ఎన్.సుధాకర్, పసుపులేటి ప్రవీణ్, మోట ప్రసాద్, పెనుబల్లి భీష్మారావు, బుద్ధుల కొండయ్య, కొర్సా ముత్తయ్య, కల్లూరు వెంకటరావు, బంటు నరేష్, తోట వెంకటరమణ, గంట కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : ఎంపిడిఒ

గుండాల సచివాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న టెంటు వద్దకు శనివారం ఎంపిడిఒ ప్రేమ్‌సాగర్ వచ్చారు. రోడ్ల సమస్యను రిలే నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం నాయకులు ఆయనకు వివరించారు. సమస్యల పరిష్కారానికి నిధులు తన పరిధిలో లేవని, అయినా పై అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్ల నిర్మాణం ప్రారంభమైన తర్వాతనే మేము మా పోరాటాన్ని విరమిస్తామని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఒకు సిపిఎం నాయకులు అందించారు.

క్వారీని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

అక్రమ క్వారీ అనుమతిని రద్దు చేయాలి

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో నిర్వహిస్తున్న అక్రమ క్వారీ తవ్వకాలు రద్దు చేయాలని ఉప సర్పంచ్ జన్ని భగత్ రామ్, వార్డు సభ్యులు వంతల మంగు డిమాండ్ చేశారు. శనివారం పద్మాపురం మైనింగ్ క్వారీ ప్రాంతంలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అక్రమ మైనింగ్ క్వారీ గ్రామానికి సమీపంలో ఉండడంతో బ్లాస్టింగ్ జరుగుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. బ్లాస్టింగ్ శబ్దానికి ఇల్లులు పగులు వస్తున్నాయని, ఏ సమయంలో ఏమి జరుగుతుందోనన్న భయాందోళనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు.ఈ క్వారీ నుండి నిత్యం వందలాది సంఖ్యలో పెద్ద పెద్ద లారీలు రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని తెలిపారు. క్వారీ లీజు పూర్తయినప్పటికీ ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమంగా క్వారీ నడుపుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి క్వారీ యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

3న కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-చింతపల్లి: మండలంలోని బెన్నవరంలో ఈనెల 3న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. విశాఖపట్నానికి చెందిన ప్రముఖ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే రోగులు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, రెండు జతల బట్టలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. కంటి సంబంధిత పరీక్షలు చేసి అవసరమైన చికిత్సలు ఈ శిబిరంలో ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు.

ఘనంగా యూత్ ఫెస్ట్

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని మెరకచింత పంచాయతీ పరిధిలోని గసరాపల్లి గ్రామంలో యూత్ ఫెస్ట్ ఘనంగా జరిగింది. విద్యా, క్రీడా రంగాల్లో యువతలో ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెంగడ బలరాం మజ్జి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, బాకూరు గణపతి రాజు మాష్టర్, సర్పంచ్ దూసూరు పద్మకుమారి హాజరయ్యారు.గ్రామంలోని పేద విద్యార్థులకు శిక్షణ, సహాయం అందిస్తూ యువత ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సంవత్సరం ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో అధిక మార్కులు సాధించిన పాడి శివకృష్ణ, దూసూరు అరుణ జ్యోతి, 10వ తరగతిలో మెరిసిన ఓరనైని అరుణ, నైని సంధ్య లకు అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దంపతులు నైని కొండబాబు, బుల్లమ్మ, వంతాల రామారావు, వార్డు మెంబర్లు సింహాచలం, చిన్నాలమ్మ, పీసా సెక్రటరీలు బాబూరావు, అప్పన్న, బాబూరావు, వీఆర్‌పీ సింహాచలం, యూత్ చైర్మన్ రామన్న దొర వంశీ కృష్ణ, సెక్రటరీ రామన్న దొర లావణ్య, ప్రెసిడెంట్ లలిత, నైని ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఫెస్ట్‌లో పాల్గొన్న యువతీయువకులు

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పనుల పరిశీలన

ప్రజాశక్తి -సీలేరు: జికె వీధి మండలం సీలేరులో త్వరలో ప్రారంభించే 1350 మెగావాట్ల సామర్థ్యం గల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ఎపి జెన్‌కో విద్యుత్‌సౌద చీఫ్ ఇంజనీర్ సివిల్ రవీందర్‌రెడ్డి సిఇ హైడల్ నాగరాజు శనివారం పరిశీలించారు. అధికారులకు సీలేరు కాంప్లెక్స్ ఎస్ఇ సివిల్ చంద్రశేఖర్‌రెడ్డి పంప్డ స్టోరేజి ప్రాజెక్టు నమూనా డిజైన్‌లో రూపొందించిన అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ శాండికోరి, నుంచి పార్వతినగర్ వరకు ఏ విధంగా వస్తుందో వివరించారు. పార్వతినగర్ వద్ద అండ గ్రౌండ్ పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించే ప్రదేశానికి అధికారులు తీసుకువెళ్లి వివరాలు వెల్లడించారు. అనంతరం స్థానిక ఎపి గురుకుల పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న కంపెనీ కార్యాలయాలు సిబ్బంది కోసం నిర్మిస్తున్న షెడ్లు పరిశీలించారు. పంప్డ స్టోరేజ్‌లో విద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలయ్యే నీరు మళ్లీ గుంటవాడ జలాశయంలో ఏ విధంగా కలుస్తుందో పరిశీలించారు. దానికి సంబంధించిన అంశాలను ఎస్సీ చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. అనంతరం సీలేరు రిజర్వాయర్ పరిశీలించి విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు పనితీరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పంప్డ స్టోరేజ్ ప్రాజెక్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

వైసిపి యూత్ కార్యదర్శిగా మురళీకృష్ణ

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: వైసీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శిగా జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుండి శనివారం ఆదేశాలు అందాయని విలేకరులకు తెలిపారు. పదేళ్లకు పైగా ఆయన పార్టీకి విశేషమైన సేవలందించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మురళీ కృష్ణను పార్టీ అధిష్టానం గుర్తించిందని పార్టీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ సింగర్‌రెడ్డి రామకృష్ణకు మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

మురళీకృష్ణ

సకాలంలో పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపిడిఒ యాదగిరేశ్వరావు

ప్రజాశక్తి - రాజవొమ్మంగి: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. మండలంలో కింద్ర, తాళ్లపాలెం, లబ్బర్తి లాగరాయి, రాజవొమ్మంగి తదితర గ్రామాల్లో శనివారం పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పింఛన్లు పంపిణీలో ఎక్కడైనా అవకతవకలు చోటు చేసుకుంటే అటువంటి వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో మారేడుమిల్లి మండలం రికార్డు

మారేడుమిల్లి : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో జూన్ నెల పంపిణికి సంబంధించి మారేడుమిల్లి మండలం జిల్లాలో 99 శాతం పంపిణి చేసి ప్రథమ స్థానంలో నిలిచి మరోసారి వార్తల్లో కెక్కింది. ఎనిమిది నెలల నుంచి వరుసగా పింఛన్ పంపిణిలో మారేడుమిల్లి మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రికార్డుకెక్కగా జూన్ నెల పింఛన్ పంపిణిలో కూడా ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. మండలంలో 1912 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ఎంపిడిఒ తూతిక శ్రీనివాసవిశ్వనాథ్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది ప్రతినెలా మొదటిరోజే 99 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



విభిన్నప్రతిభావంతురాలికి పింఛన్ ఇస్తున్న ఎంపిడిఒ శ్రీనివాసవిశ్వనాథ్

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

79 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - కొయ్యూరు : చీడిపాలెం పంచాయతీ ములకలపాడు గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా అన్నమయ్య జిల్లా పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు అనే వ్యక్తి ఒరిస్సా నుండి 79.47 కేజీల గంజాయిని కారులో తరలిస్తూ పోలీసులకు చిక్కాడు. గంజాయిని ఒరిస్సా నుండి బెంగళూరుకి తరలిస్తున్నట్టు ఎస్ఐ కిషోర్‌వర్మ తెలిపారు. దీని విలువ సుమారు 3,97,350 రూపాయలని ఆయన తెలిపారు. గంజాయి తరలిస్తున్న కారు కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మోతుగూడెం : జిల్లాలోని వై రామవరం మండలం, బొడ్డగండి పంచాయతీ డొంకరాయి గ్రామానికి చెందిన పాంగి రమేష్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి తన కుటుంబంతో ఇంట్లో కింద పడుకుని నిద్రిస్తుండగా విషపూరితమైన పాము కాటు వేసింది. రమేష్ వీపు వెనక భాగంలో కాటు వేసింది. డొంకరాయిలో జెన్కో ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. శనివారం ఉదయం చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడు.

డిఇఇ దుర్గాశ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎపి జెన్‌కో అధికారులు

డిఇఇ దుర్గాశ్రీనివాసరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - సీలేరు: డిఇఇ దుర్గాశ్రీనివాసరావు సేవలు అభినందనీయమని ఎస్ఇ సివిల్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జికె వీధి మండలం ఎపి జెన్‌కో సీలేరు క్యాంపు డిఇఇగా పనిచేసి బదిలీ అయిన దుర్గా శ్రీనివాసరావుకు శనివారం ఎపి జెన్‌కో అధికారులు ఘనంగా సన్మానించారు. సీలేరు శంకు అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్ఇ సివిల్ చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీలేరు క్యాంప్ సబ్ డివిజన్‌లో డిఇఇగా ఒకపక్క ప్రజలతో మమేకమై మరొక పక్క సబ్ డివిజన్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తనదైన శైలలో వ్యవహరించారన్నారు. ఎఇఇ సురేష్, ఇఇ రాజేంద్రప్రసాద్, పంపుస్టోరేజ్ ప్రాజెక్టు ఇఇ భాస్కరరావు, డిఇఇ అప్పలనాయుడు, జైపాల్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య అధ్యాపకుల కొరత పరిష్కారానికి చర్యలు

- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హేమలత దేవి

ప్రజాశక్తి-పాడేరు : జూన్ 2024లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి) తనిఖీ నిర్వహించి మౌలిక సదుపాయాల్లో లోపాలను గుర్తించి తరగతుల నిర్వహణకు అభ్యంతరం జారీ చేసిందని, తదుపరి ఆగస్ట్ 2024లో ప్రభుత్వం అండర్ టేకింగ్ ఇచ్చిన తరువాత మొదటి సంవత్సరం విద్యార్థులకు బోధన తరగతులు, పరికరాలు, వసతి సౌకర్యాలను సమకూర్చడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హేమలత దేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ నుండి 25 మంది వైద్య అధ్యాపకులను పాడేరు మెడికల్ కాలేజ్ కు బదిలీ చేసి నియమించడం జరిగిందని, దీని ఆధారంగా ఆగస్ట్ 2024లో ఎన్ఎంసి 50 సీట్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఎన్ ఎం సి తనిఖీ అనంతరం సీట్ల పెంపు గురించి ప్రస్తుత రానుందని తెలిపారు. వైద్య అధ్యాపకుల కొరత సమస్య త్వరలో పరిష్కారమవుతుందని తెలిపారు.పాడేరు మెడికల్ కాలేజ్ 2024లో మొదటి బ్యాచ్ ప్రారంభించినందున ఆ విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని, వారికి తగినంత అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, బోధన పరమైన ఇబ్బంది ఏమీ లేదని స్పష్టం చేశారు. వైద్య అధ్యాపకుల నివాస క్వార్టర్స్ నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

దినచర్యలో యోగా భాగం కావాలి

- కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి -పాడేరుటౌన్ : యోగా ప్రతి ఒక్కరి దిన చర్యలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 22 మండలాలలో యోగ సాధన జరిగిందని, 22 మండలాలలో సుమారు 4,500 మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన యోగా సాధనలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు.ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తూ విద్యార్థులతో చేయించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యోగా పోటీలు నిర్వహించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యోగా నోడల్ అధికారిని నియమించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎంపిడిఓలు, తహసీల్దార్లు, సచివాలయ అధికారులు వారి తీసుకుని మిగిలిన వారిని నమోదు చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఈఓ పి.బ్రహ్మాజీరావు, ఎంఈఓలు సరస్వతి, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

కాఫీ ఎడి అప్పలనాయుడుకు సన్మానం

ప్రజాశక్తి-పాడేరు: ఐటీడీఏ కాఫీ సహాయ సంచాలకులు జి.అప్పల నాయుడు పదవీ విరమణ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో శనివారం ఆయనకు ఘనంగా సత్కరించారు. సన్మాన సమావేశానికి ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ విస్తరణకు అప్పలనాయుడు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ సేవలు అందించాలని చెప్పారు. పదవి విరమణ పొందిన జి అప్పలనాయుడు మాట్లాడుతూ ఐటిడిఏ లో కాఫీ విభాగంలో పనిచేయడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలనా అధికారి ఎం. హేమలత, ఐటీడీఏ మేనేజర్ వరంజ్యోతి, ఐటీడీఏ సిబ్బంది, కాఫీ ఏతలు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న అధికారులు

ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -పాడేరు: ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక తలారి సింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం బదిలీల ప్రక్రియ నిర్వహించారు. గెజిటెడ్ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బదిలీలు చేపట్టారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన కౌన్సిలింగ్ 2 గంటలు ఆలస్యంగా మొదలైంది. ప్రధానోపాధ్యాయుల సీనియారిటీ జాబితా తప్పుల తడకగా ఉండడంతో ఆలస్యంగా మొదలైంది చాలా మంది ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. జిఓ నెంబర్ 23 లోని మార్గదర్శకాలు పాటిస్తామని చెప్పి గందరగోళంలో బదిలీల ప్రక్రియ సాగిందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వి.మహేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ సీనియారిటీ జాబితాను పరిశీలించి అభ్యంతరాలకు అవకాశం లేకుండా ఏర్పాటు చేయడం తో చాలా సమస్యలు తలెత్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు టి.చిట్టిబాబు, పి. దేముడు, కే.రఘునాథ్,యం. బాబురావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు

ఆక్రమణల తొలగింపు

చింతపల్లిలో తొలగిస్తున్న ఆక్రమణలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పాడేరు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పలు చోట్ల ఆక్రమణల తొలగింపు పనులు నిర్వహిస్తున్నారు. ఆక్రమణదారులకు ముందస్తు నోటీసులు జారీ చేసి తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా కేంద్రం పాడేరు లోని అంబేద్కర్ సెంటర్లో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించే ప్రక్రియ చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న షాపులు, నివాస గృహాలను తొలగించారు.

చింతపల్లి: మండలంలోని హనుమాన్ జంక్షన్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకూ ప్రధాన రహదారికి ఇరువైపులా అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను అధికారులు శనివారం కూల్చివేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్టు తహశీల్దార్ టి. రామకృష్ణ తెలిపారు.అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు మరింతగా కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ ద్వారా అక్రమణల తొలగింపు కొనసాగుతుందని, వ్యాపారులు, స్థానికులు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుభాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, వీఆర్వో పండన్న తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాల్సిందే :

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు: రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు, సిసిఎల్ఎ మార్గదర్శకాల ప్రకారం ఆక్రమణలు తొలగించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. శనివారం తనను కలసిన పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా నదీ గర్భాలు, ప్రభుత్వ పోరంబోకు భూములు, నీటి వాగులు, రహదారి మార్జిన్లలో ఆక్రమించిన ఆక్రమణలను ఎనిమిది వారాలలోగా తొలగించాలని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రెండు రోజుల గడువు తరువాత తొలగింపుల ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే రహదారి వెడల్పుకు సంబంధించి మార్కింగ్ చేయడం జరిగినందున మార్కింగ్ ప్రకారం ఆయా యజమానులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకొని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

కొనసాగిన వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ

మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగుతున్నాయి. ఈ విజ్ఞాన శిబిరాలు ప్రారంభించి సుమారు మూడు వారాలు పైబడిన ఇప్పటివరకు కొనసాగిస్తూ విద్యార్థులకు, చిన్నారులకు రోజుకు ఒక అటల పోటీలను నిర్వహిస్తూ ఉత్సాహపరుస్తున్నారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో కథల పోటీలు నిర్వహించారు.సెలవుల్లో ఇటువంటి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తూ విజ్ఞానాన్ని పెంపొందించడం ఎంతో ఆనంద దాయకమని విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు అంటున్నారు.

కథలు చదువుతున్న విద్యార్థులు

'వెన్నుపోటు దినం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పాడేరు: వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 4న అన్ని నియోజకవర్గ కేంద్రంలో తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమ వాల్ పోస్టర్లను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరు ఎమ్మెల్యే. మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో అరకు శాసన సభ్యులు .రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు పార్లమెంట్ పరిశీలకులు .బొడ్డేడ ప్రసాద్, మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవిలు పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ,రాష్ట్రంలో శాంతిభద్రతలు గాలికి వదిలేసి వైయస్సార్ సీపీ శ్రేణులపై కక్షతో తప్పుడు కేసులు పెట్టి హత్యలు, దాడులు విధ్వంసాలు, అఘాయత్యాలు చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమం, ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టకుండా కేవలం వారి నాయకులు సొంత ప్రయోజనాల కోసం పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రతి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు ,జడ్పిటిసిలు అందరూ భాగస్వాములై నాయకులతో కార్యకర్తలతో సమన్వయం చేసుకొని ప్రజలతో కలిసి తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాడేరు అరకు నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

20 తులాల వెండి వితరణ

ప్రజాశక్తి -చింతపల్లి: మండలంలోని కొమ్మంగి గ్రామ దేవత రామాలయానికి గ్రామస్తులు పండ వరలక్ష్మి (చిన్ని) 20 తులాల వెండి శతగోపాన్ని వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిసిసి చైర్మన్ శ్రవణ్ కుమార్

డిపోల వద్దనే రేషన్ సరుకులు

- జిసిసి చైర్మన్ శ్రావణ్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి -అనంతగిరి: ప్రతి పంచాయతీ పరిదిలో డిఆర్డిపోలోనే నిత్యావసర సరుకులు ప్రతినెల ఒకటో తేదీ నుండి పంపిణీ జరుగుతుందని రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలో పర్యటనకు వచ్చిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, డియర్ డిపోల్లో నిత్యావసర సరుకులు తీసుకోవడంతో అన్ని రకాల సరుకులు అందుబాటులో ఉంటాయని, ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సరుకులు పంపిణీ చేయడంలో జిసిసి సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబ్బారావు మాజీ ఎంపిటీసీ కొండమ్మ, వైస్ సర్పంచ్ నరేంద్ర, యూనిట్ ఇంచార్జి లక్ష్మణ్ టీడీపీ నాయకులు సన్నీ బాబు తిరుపతిరావు మహేశ్ అప్పలస్వామి, రామకృష్ణ, దేముడు, శ్యామ్ పాల్గొన్నారు

బొర్రా గుహల సందర్శన

ప్రజాశక్తి -అనంతగిరి: బొర్రా గుహలు ఆకర్షణీయంగా ఉన్నాయని విపుల్ ఉజ్వల్ ఐఏఎస్ లైసెనింగ్ అధికారి రమేష్ నాయుడు అభిప్రాయపడ్డారు శనివారం తమ కుటుంబ సమేతంగా బొర్రా గుహలు ముందుగా సందర్శించారు. బొర్రా గుహల చరిత్రను గైడ్స్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందాలను తిలకించారు. మండల పరిషత్ అధికారి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు

నిత్యావసర సరుకుల అందజేత

ప్రజాశక్తి - పెదబయలు: మండలంలో సీతాగుంట పంచాయతీ రోగుల గ్రామంలో అనాధ కుటుంబానికి సహాయం చేసిన దాతలు అందరికీ ధన్యవాదాలను సిపిఎం మండల కార్యదర్శి సన్నిబాబు తెలియజేశారు.శనివారం సీత గుంట పంచాయతీ రోగుల గ్రామానికి చెందిన వెచ్చంగి కమలమ్మకు పిల్లల ముగ్గురు ఆడపిల్లలు జన్మనిచ్చిన కుటుంబానికి బియ్యం బస్తాలు, ఇతర సరుకులను సిపిఎం మండల కార్యదర్శి సన్నిబాబు, వైస్ సర్పంచ్ బొండా గంగాధరం, వెచ్చంగి విశ్వనాథం, జర్సింగి మన్మధరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందించారు.

కుట్టుశిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ యాదగిరేశ్వరరావు

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి

ప్రజాశక్తి - రాజవొమ్మంగి: స్థానిక వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. రాజవొమ్మంగిలో వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఎంపిడిఒ యాదగిరేశ్వరావు, వెలుగు ఎపిఎం రామాంజనేయులు పర్యవేక్షించారు. శిక్షణ పొందుతున్న మహిళలు ఏ విధంగా కుడుతున్నది, వారు నేర్చుకున్న మెలకువలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. శిక్షణలో 75 శాతం హాజరు ఉన్న వారికి శిక్షణ పూర్తయిన అనంతరం కుట్టుమిషన్ ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

2న తాగునీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్- 2 వార్డ్ నెం.6, 7 పరిధిలో జూన్ 2న తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జివిఎంసి తాగునీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. గోస్తని హెడ్‌వాటర్ వర్క్స్ నుండి త్రాగు నీటిని పంపింగ్ చేయు ప్రధాన 700 ఎంఎం డయా పైప్‌లైన్ మారికవలస ఎంఆర్ఎఫ్ టైర్స్ షోరూం దగ్గర లీక్ అవుతుండడం వల్ల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. జోన్ 2 వార్డ్ నెం.6లో కొమ్మాది, ఎంఎస్ఆర్ లే అవుట్, సాయిప్రియ లే అవుట్, సంపత్ నగర్, లక్షివానిపాలెం ఎస్సీ కాలనీ, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం. పి.యం.పాలెం, అశోక్‌నగర్, తులసి నగర్, వార్డ్ నెం.7లో చంద్రం పాలెం, కళానగర్, కష్ణనగర్, యన్.జి.ఓస్ కాలనీ, వుడా కాలనీ ఉన్నాయన్నారు. ప్రత్యమ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తారని తెలిపారు.

కొత్త అనుభూతిని కలిగించే షైన్స్ బటర్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఐటిసి సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్ (వెన్న) కుకీని విడుదల చేసిందని, ఇది బటర్‌కుకీ ప్రియులకు కొత్త అనుభవాన్ని అందిస్తుందని, ఐటిసి లిమిటెడ్ బిస్కెట్స్, కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ తెలిపారు. స్థానిక హోటల్లో మీడియాతో మాట్లాడుతూ ఈ కుకీని ప్రత్యేకంగా తయారు చేయటం జరిగిందన్నారు.

నేడు తొట్లకొండపై యోగాసనాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఆదివారం ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రమైన తొట్లకొండపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు టూరిజం అధికారిణి జె.మాధవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నుంచి 8 గంటల మధ్యలో ఇండియన్ నేవీ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ యోగా అసోసియేషన్ల సభ్యులు, జిల్లా అధికారులు సుమారు వెయ్యి మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

హక్కుల రక్షణకు ఆర్‌టిఐ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మానవ హక్కుల సంరక్షణకు ఆర్‌టిఐ హ్యూమన్‌రైట్స్ ఉందని, ఎవరికి ఎటువంటి అన్యాయం జరిగినా తమను సంప్రదించవచ్చని ఆర్‌టిఐ సౌత్‌ఇండియా చైర్మన్ ఆల్ఫాకృష్ణ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ సంస్థ మానవహక్కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆర్‌టిఐ చట్టం పౌరులకు సమాచారాన్ని కోరడానికి, ప్రభుత్వ విధులకు బాధ్యత అడిగే హక్కును కలిగి ఉందన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌టిఐ సౌత్‌ఇండియా చైర్మన్ ఆల్ఫాకృష్ణ

'ఫిట్జీ' పై చర్యలు తీసుకోవాలి

కళాశాల బాధితుల సంఘం అధ్యక్షులు హరిచంద్ర డిమాండ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రెండేళ్ల కోర్స్ ఐఐటి జెఇఇ మెయిన్స్ అడ్వాన్స్ విద్య అంటూ రూ.కోట్లు కాజేసిన ఫిట్జీ విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని ఫిట్జ్ బాధితుల సంఘం అధ్యక్షుడు వాలిశెట్టి హరిచంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిట్జ్ కళాశాల యజమాన్యం సుమారు 200 మంది విద్యార్థుల నుండి రెండేళ్ల కోర్సు కోసం ప్రతి విద్యార్థి నుండి రూ.2.50 లక్షల నుండి రూ. 7.50 లక్షల వరకు ఫీజులు వసూలు చేసి అకస్మాత్తుగా కళాశాల మూసివేసిందని తెలిపారు. ఈ సంస్థకు విశాఖలో శాంతిపురం, ఎంవిపిలో రెండు బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. మొదటి సంవత్సరం కోర్సు పూర్తి కాగానే ఎంవిపిలోని రెండో బ్రాంచ్ కూడా మూసేశారని తెలిపారు. విషయం తెలిసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ వేరే కాలేజీలో చేర్చారని తెలిపారు. ఎంవిపి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు నమోదు చేసినట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఫిట్జ్ కళాశాలకు ఉన్న 32 సంస్థలపై కేసులు ఉన్నాయని, 35 నగరాల్లో ఇలా చేశారని కమిషనర్ తెలిపారు. సుమారు రూ.250 కోట్లు ఆ కళాశాల యాజమాన్యం కాల్ చేసిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుని న్యాయం చేయాల్సిందిగా ఆయన కోరారు. సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఫిట్జ్ బాధితుల సంఘం అధ్యక్షుడు వాలిశెట్టి హరిచంద్ర

యోగాలో ప్రజలను భాగస్వాములను చేయాలి

మాట్లాడుతున్న యోగా ఉత్సవాల మొబలైజేషన్,ట్రాన్స్ పోర్టు నోడల్ అధికారి డాక్టర్ మల్లికార్జున

యోగా ఉత్సవాల మొబలైజేషన్, ట్రాన్స్‌పోర్టు నోడల్ అధికారి డాక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యమయ్యేలా పక్కా చర్యలు చేపట్టాలని, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్, యోగా ఉత్సవాల మొబలైజేషన్,ట్రాన్స్ పోర్టు నోడల్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున జిల్లా అధికారులకు సూచించారు.

ఏర్పాట్ల పర్యవేక్షణకు శనివారం జిల్లాకు ఆయన వచ్చారు. కలెక్టరేట్ సమావేశ భవనంలో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, జెసి మయూర్ అశోక్, ఇపిడిసిఎల్ సిఎండి పద్వీతేజ్‌తో కలిసి వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రతి 24 చదరపు అడుగులకు ఒక్కరు చొప్పున యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజలను తీసుకొచ్చే వాహనాల నిర్వహణలో పక్కాగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో చేపట్టిన చర్యలను మ్యాపుల సాయంతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. జెసి, ఇపిడిసిఎల్ సిఎండి, భీమిలి ఆర్‌డిఒ సంగీత్ మాధుర్, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే సమ్మర్ క్యాంపు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఈస్ట్‌కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 23 నుంచి మే 30 వరకు అనురాగ్ మాంటిస్సోరి స్కూల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ 2025 శనివారం విశాఖపట్నం రైల్‌క్లబ్‌లో ముగిసింది. నెల రోజుల పాటు జరిగిన క్యాంప్‌లో, కరాటే, యోగా, కాలిగ్రఫీ, డ్రాయింగ్, చెస్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కీబోర్డ్, గాత్ర సంగీతం, నృత్యాలలో సెషన్లు నిర్వహించారు. ఈ సంవత్సరం కొత్త కోణాన్ని జోడించి మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్యాబ్రిక్ డిజైనింగ్, టైలరింగ్ తరగతులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈస్ట్‌కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా మాట్లాడుతూ ఈ శిబిరం నగరంలోని పిల్లలు రైల్వేల యొక్క విస్తారమైన వనరులను ఉపయోగించుకోవడానికి వారి నైపుణ్యాలను పెంపొందించుకోడానికి, జట్టు స్ఫూర్తి పెంచుకోడానికి ఉపయోగపడుతుందన్నారు. వారి సెలవులను సద్వినియోగం చేసుకోడానికి ఇది ఒక మంచి అవకాశం కల్పించిందన్నారు. ఈ సంవత్సరం శిబిరంలో రైల్వేయేతర కుటుంబాల నుంచి వచ్చిన 100 మందికి పైగా పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షురాలు మధుస్మితా సాహూ కార్యదర్శి అంకితశర్మ ఇతర కార్య నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే సమ్మర్ క్యాంపులో పాల్గొన్న పిల్లలు, మహిళలు

విజేతగా నిలిచిన చింతూరు యుఎఫ్‌సి జట్టు

క్రికెట్ టోర్నీ విజేత చింతూరు యుఎఫ్‌సి జట్టు

ప్రజాశక్తి - చింతూరు : చింతూరు మండలం కుమ్మూరు గ్రామంలో నెలరోజులుగా కుమ్మూరు యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో సుమారు 60 జట్లు పాల్గొనగా చింతూరు యూఎఫ్‌సి, ఆర్యూర్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. మొదట ఆర్యూరు జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నారు. చింతూరు యూఎఫ్‌సి జట్టు నిర్దేశ 15 ఓవర్లలో 138/6 రన్స్ చేయగా 139 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్యూర్ టీం 13 ఓవర్లలో 78 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. దీంతో చింతూరు యూఎఫ్‌సి జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 70 వేలు చింతూరు జట్టు గెలుచుకుంది. రన్‌రప్ ఆర్యూర్ జట్టుకి 40 వేలు ద్వితీయ బహుమతిగా టోర్నమెంట్ నిర్వాహకులు అందజేశారు. ఇటీవల ప్రమాదవశాత్తూ సీలేరు నదిలో గల్లంతై మృతి చెందిన దిలీప్‌కుమార్ అనే క్రీడాకారుడికి చింతూరు యూఎఫ్‌సి జట్టు సభ్యులు తమ బహుమతి నగదు మొత్తం రూ.70 వేలు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.

'గణిరాజు' కథ స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 'గణిరాజు సిరిపురం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఏషియన్ పెయింట్స్ సిఇఒ అమిత్‌సింగిల్ కొనియాడారు. నగరంలోని ఒక హోటల్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ 'కామ్యాబీ కే రంగ్' లో విశాఖపట్నానికి చెందిన గణిరాజు సిరిపురం ప్రయాణం చేశారన్నారు. 'ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ' ద్వారా పాఠాలు నేర్చుకుని, గణిరాజుతో పాటు ఎందరో తమ జీవితాలను మార్చుకున్నారన్నారు.

మల్లికార్జునరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సమాచార పౌర సంబంధాల శాఖలో అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్‌గా మల్లికార్జునరావు ఉత్తమ సేవలు అందించారని జిల్లా పౌరసంబంధాల అధికారి ఎస్.వి.రమణ అభినందించారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విభజన అనంతర ఆంధ్రప్రదేశ్ వరకూ రెండు రాష్ట్ర అసెంబ్లీల్లోనూ తన పనితనంతో మల్లికార్జునరావు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రాంతీయ సమాచార ఇంజనీర్ కార్యాలయపు సూపరింటెండెంట్ అన్నమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్ బాలాజీ, ఎపిఆర్ఒ శ్రీనివాసరావు, ఎవిఎస్ వెంకటరావు, సీనియర్ అసిస్టెంట్ మాధవి, పిఆర్ఓ కిషోర్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మల్లికార్జునరావు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు , రాష్ట్ర సమాచార కేంద్రం, ప్రాంతీయ సమాచార ఇంజనీర్ కార్యాలయం, జిల్లాసమాచార పౌరసంబంధాల శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లిక్కర్ డాన్ చంద్రబాబు

- ఆయన అవినీతిని కాగ్ బయట పెట్టింది

- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : లిక్కర్ డాన్ చంద్రబాబు అని చంద్రబాబు హయంలో 25వేల కోట్ల లిక్కర్ కుంభకోణం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, వైసిపి దక్షిణ ఇంచార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. ఆశీలుమెట్ట కార్యాలయంలో శనివారం 4న జరగనున్న 'వెన్నుపోటుదినం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ.5వేల కోట్లు చొప్పున బాబు అవినీతికి పాల్పడ్డాడని స్వయంగా కాగ్ రిపోర్టులో బయట పడిందన్నారు. ఇంటివద్దకే రేషన్ ఇచ్చి 18,500 మందికి జగన్ ఉపాధి కల్పించారన్నారు. విద్యాశాఖమంత్రి లోకేష్ విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో 50 శాతం పైగా విద్యార్థులు రీవాల్యుయేషన్‌కి దరఖాస్తు పెట్టుకోవడం చరిత్రలో మొదటిసారన్నారు. ఈ నెల 4న నిర్వహించనున్న వెన్నుపోటుదినం విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దక్షిణ కార్పొరేటర్లు, పార్టీ వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.